


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ




సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం 4, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# పాలకుల పాపం... వలస కార్మికులకు శాపం

ఎడిటర్ డా॥అనిల్ కుమార్

కుప్పకూలిన టన్నెల్, టన్నెల్‌లో ఎనిమిది మంది కార్మికుల గల్లంతు, ఇంకా దొరకని ఆచూకీ, టన్నెల్‌లో చిక్కుకున్నవారు బతికేనా?, మృత్యు సొరంగం, ఆనవాళ్లు గుర్తింపు ఇవన్నీ శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగ మార్గంలో ప్రమాదంపై వివిధ పత్రికల్లో వచ్చిన ప్రధాన శీర్షికలు. ఘటన తీవ్రతను తెలుపుతున్న అంశాలు. పదిరోజులైనా కార్మికులను బయటకు తీసుకురావడంలో ప్రభుత్వం విఫలమైంది. వారు బతికున్నారా, చనిపోయారా? ఇలాంటి వేదనతో టన్నెల్ బయట నిద్రాహారాలు మాని వారి కుటుంబాలు చేస్తున్న హాహాకారాలు వర్ణించలేనివి. ఈ పరిస్థితుల్లో కార్మికులను రక్షించడం, వారి కుటుంబాలను ఓదార్చడం పాలకవర్గాల కనీస బాధ్యత.కానీ ఇక్కడ ప్రమాదానికి మీరు కారణమంటే? మీరే కారణమంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీపడి మరీ ఆరోపణలు చేసుకుంటున్నాయి. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానిది మరీ బాధ్యతారాహిత్యం.

వివరాలు 2లో..





## సింగరేణి విస్తరణలో ముందడుగు

- రాజస్థాన్ లో విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి ఒప్పందం
- సంయుక్తంగా 3100 మెగావాట్ల సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందడుగు
- ఈ ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టమ

అక్షర విజేత,హైదరాబాద్

సింగరేణి చరిత్రలో మరో గొప్ప వ్యాపార విస్తరణకు నాంది పడింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోని విద్యుత్ సంస్థతో కలిసి సంయుక్తంగా 3100 మెగావాట్ల సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందడుగు వేసింది. సోమవారం రాజస్థాన్‌లోని జైపూర్ లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాజస్థాన్ ఇంధన శాఖ మంత్రి హీరాలాల్ నగర్ సమక్షంలో సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ అధికారులు ఈ మేరకు కీలక ఒప్పందం చేసుకున్నారు.ఈ ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టమని, త్వరలోనే ఇది కార్యాచరణలోకి వస్తోందని, సింగరేణి వ్యాపార విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం ఇది ఎంతగానో దోహదం చేస్తుందని భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అపార బొగ్గు నిల్వలతో థర్మల్ విద్యుత్కు నిలయంగా.. రాజస్థాన్ రాష్ట్రం సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా దేశంలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాయన్నారు.

-మిగతా 2లో




## 5ఆస్కార్‌లను గెలుచుకున్న (వేశ్యకథ) "అనోరా"

అక్షర విజేత,హైదరాబాద్

లాస్ ఏంజిల్స్‌లోని ఐకానిక్ డాల్బీ థియేటర్ ఆస్కార్ అకాడమీ అవార్డుల ప్రకటనకు వేదిక అయింది.ఈ నేపథ్యం లో డాల్బీ థియేటర్‌లో 97వ అకాడమీ అవార్డుల వేడుక నేడు గ్రాండ్ గా జరిగింది. ఈ వేడుకల్లో విజేతలకు ఆస్కార్ అవార్డులు అందించారు. ఆస్కార్స్-2025లో మైకీ మాడిసన్ ఉత్తమ నటిగా నిలిచిన విషయం తెలిసిందే.

-మిగతా 2లో



## సింహ సఫారీకి వెళ్లిన ప్రధాని మోడీ

అక్షర విజేత,గుజరాత్:

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లోని జునాగఢ్ జిల్లాలోని గిర్ వన్యప్రాణుల అభయారణ్యంలో సింహ సఫారీకి వెళ్లారు. సిన్హ్ సదన్ నుండి ప్రధాని కొంతమంది మంత్రులు, అటవీ శాఖ సీనియర్ అధికారులతో కలిసి ఆయన సింహ సఫారీకి వెళ్లారు. గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయం అయిన ససన్ గిర్‌లో

-మిగతా 2లో



## రేవంత్ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలే

### హరీశ్ రావు ధ్వజం

అక్షర విజేత,హైదరాబాద్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ధ్వజమెత్తారు. . తమ హయాంలో ఎస్ఎల్‌బీసీ కోసం రూ.3 వేల కోట్లకుపైగా ఖర్చు చేసి 11 కిలోమీటర్లు తవ్వినట్లు చెప్పారు. ఈ విషయంపై ఎక్కడికైనా చర్చకు రమ్మంటే వస్తానన్నారు. తాను చెప్పింది తప్పు అని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని

## కృష్ణా జలాలను ఎపి తరలించుకుపోతున్నది..చర్యలు తీసుకోండి

### కేంద్ర మంత్రి పాటిల్‌కు రేవంత్ వినతి

అక్షర విజేత,న్యూ ఢిల్లీ

కృష్ణానదీ జలాల కేటాయింపులపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర జల శక్త మంత్రి సిఆర్ పాటిల్‌ను కోరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్‌తో కలసి నేడు కేంద్రమంత్రిని రేవంత్ కలిశారు.. కృష్ణా జలాల కేటాయింపులలో ఇప్పటికే తెలంగాణకు అన్యాయం జరిగిందని వివరించారు. అలాగే ఎపి ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్ట్ పై అభ్యంతరాలు ఉన్నాయని, వెంటనే ఆ ప్రాజెక్ట్ ను నిలిపివేయాలని కోరారు.. గోదావరి జలాలలు కేటాయింపులు లేకుండానే ఎపి భారీ ప్రాజెక్ట్ నిర్మాణాలు

వివరాలు 2లో..



## బాధ్యతలు తీసుకున్న జాతీయ పసుపు బోర్డు సెక్రెటరీ భవానీ



వివరాలు 2లో..

# 5ఆస్కార్‌లను గెలుచుకున్న (వేశ్యకథ) "అనోరా"



'అనోరా' చిత్రానికి గాను ఆమె ఉత్తమ నటిగా అవార్డును గెలుచుకుంది. పట్టుమని 10 చిత్రాల్లో కూడా నటించకుండానే మైకీ మాడిసన్ ఈ ఘనత సాధించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ క్రమంలో ఆస్కార్స్–2025లో హాలీవుడ్ ఫిల్మ్ అనోరా సంచలనంగా మారింది. 'అనోరా' అనే రొమాంటిక్ కామెడీ మూవీకి బెస్ట్ పిక్చర్‌తో సహా 5 కేటగిరీల్లో అవార్డులు వచ్చాయి. ఈ మూవీలో వేశ్యల గురించి ఉంటుంది. వారి గురించి చాలా అద్భుతంగా సినిమాలో వివరించారు. రష్యాలోని రిచ్ ఫ్యామిలీ యువకుడు అమెరికాలో ఒక వేశ్యను ప్రేమ వివాహం చేసుకుంటాడు. ఈ విషయం తెలియడంతో అతడిని పేరెంట్స్ ఇంటికి తీసుకెళ్లిపోతారు. ఆ తర్వాత ఏం జరిగిందనేదే ఈ మూవీ కథ. 'అనోరా' అనేది ఒక లాటిన్ పదం. దీనికి తెలుగులో 'గౌరవం' అని అర్థం. 'వేశ్యలూ మనుషులే.. వారిని చిన్న చూపు చూడొద్దు' అని ఈ మూవీలో చూపించారు. ప్రస్తుతం ఈ మూవీ ఆస్కార్ అవార్డు గెలుచుకుంది.

# సింహ సఫారీకి వెళ్లిన ప్రధాని మోడీ

ప్రధానమంత్రి జాతీయ వన్యప్రాణుల బోర్డు ఏడవ సమావేశానికి కూడా అధ్యక్షత వహిస్తారు. ఎన్బీడబ్ల్యూఎల్ లో ఆర్మీ చీఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, ఈ రంగంలో పనిచేస్తున్న ఎన్జీవోల ప్రతినిధులు, చీఫ్ వన్యప్రాణుల వార్డెన్లు, వివిధ రాష్ట్రాల కార్యదర్శులు సహా 47 మంది సభ్యులు ఉన్నారు. సమావేశం అనంతరం, ప్రధాని మోదీ ససన్‌లో కొంత మంది మహిళా అటవీ సిబ్బందితో కూడా సంభాషిస్తారు. ఆసియాటిక్ సింహాల సంరక్షణ కోసం ఉద్దేశించిన ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 2,900 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసిందని ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం, ఆసియాటిక్ సింహాలు గుజరాత్‌లోని 9 జిల్లాల్లోని 53 తాలూకాలలో దాదాపు 30,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నివసిస్తున్నాయని తెలిపారు. ఒక జాతీయ ప్రాజెక్టులో భాగంగా, జునాగఢ్ జిల్లాలోని న్యూ పిపాల్య వద్ద 20.24 హెక్టార్లకు పైగా భూమిలో నేషనల్ రిఫరల్ సెంటర్ ఫర్ వైల్డ్‌లైఫ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

# సింగరేణి విస్తరణలో ముందడుగు

పురోగతి పంథాలో సాగుతున్న ఈ రెండు రాష్ట్రాలు తమ భౌగోళిక పరిస్థితులను అవకాశాలుగా మలచుకోవడానికి పరస్పర సహకారంతో ముందుకు రావడంతో దేశ ఇంధన రంగంలో విప్లవాత్మకమైన మార్పునకు శ్రీకారం చుట్టినట్లు అయిందన్నారు.తెలంగాణ – రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుందన్నారు. ఇరు సంస్థలు జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ను, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేయనున్నాయని, పెరుగుతున్న దేశ విద్యుత్ అవసరాలకు ఈ ఒప్పందం ఎంతో దోహదపడనున్నదని పేర్కొన్నారు.ముఖ్యంగా వినియోగదారులకు చవకైనా విద్యుత్ను అందించగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ఈ ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజస్థాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ ఇప్పటివరకు తమ రాష్ట్ర విద్యుత్తు శాఖ కోల్ ఇండియా అనుబంధ సంస్థలతో మాత్రమే ఇటువంటి ఒప్పందాలు చేసుకొందని, ఇప్పుడు దక్షిణాదిలో ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థగానే కాక థర్మల్, సోలార్ విద్యుత్ రంగాలలో అనుభవం ఉన్న సింగరేణితో ఒప్పందం కుదరడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు.

సింగరేణికి గల అనుభవం రీత్యా ఒప్పందంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులతో పాటు రానున్న కాలంలో మరిన్ని కొత్త ప్రాజెక్టులు కూడా సింగరేణితో కలిసి పని చేయడానికి తమ రాష్ట్ర విద్యుత్ శాఖ సానుకూలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర ఇంధన శాఖ అడిషన్ చీఫ్ సెక్రటరీ అలోక్, తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, సింగరేణి డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు పాల్గొన్నారు.ఒప్పంద వివరాలు ఈ విధంగా ఉన్నాయిఈ ఒప్పందం ప్రకారం 1,600 మెగావాట్ల (2ఐ800మె.వా) థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతోపాటు 1,500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. మొత్తం పెట్టుబడిలో సింగరేణి సంస్థ 74 శాతం వాటాను, రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ 26 శాతం వాటాను చెల్లించనున్నాయి. రాజస్థాన్ ప్రభుత్వం తన వాటా కింద చెల్లించాల్సిన 26 శాతం ధనాన్ని సోలార్, మరియు థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు అవసరమైన స్థలాలు, మౌలిక సదుపాయాల రూపంలో కాగా, సింగరేణి తన వాటాగా అంగీకరించిన 74 శాతాన్ని ధన రూపంలో చెల్లించనుంది. ప్లాంట్ల ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని అన్ని రకాల అనుమతులతో సింగరేణికి ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్పగించనున్నది.

ఈ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తు కొనుగోలుకు సంబంధించి డిస్కములతో ఒప్పందాలు (పీపీఏ) తదితర అంశాలను రాజస్థాన్ ప్రభుత్వ విద్యుత్ శాఖ వారు చేపట్టనున్నారు. పరస్పర అవగాహనతో లాభదాయకంగా ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తారు.ఒక్కసారిగా మారిపోనున్న సింగరేణి ముఖచిత్రం సింగరేణి సంస్థ ఇప్పటివరకు కేవలం తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై తన బొగ్గు ఉత్పత్తి మరియు థర్మల్, సోలార్ రంగాలలో అడుగు పెట్టి విద్యుత్ ను ఉత్పత్తి చేస్తోంది. ప్రస్తుతం 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఏర్పాటు చేయగా అదే ప్రదేశంలో మరో 800 మెగా వాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి.

అలాగే ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థ 2026 నాటికి 450 మెగావాట్లకు పైగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి బొగ్గు సంస్థల్లో నెట్ జీరో కంపెనీగా నిలవాలని ప్రణాళికా బద్ధంగా ముందుకుపోతుంది. వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ వద్ద ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే ప్రాజెక్టును చేపట్టింది. ఇది మరో 30 రోజుల్లో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించనుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఇదే ప్రాంతంలో 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగిస్తుంది. ఇదిలా ఉండగా ఈరోజు రాజస్థాన్ ప్రభుత్వంతో చేసుకుంటున్న 3,100 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక ప్రాజెక్టుల ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలవనుంది.రాష్ట్ర ప్రభుత్వం అంగీకారంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో, సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఈ ఒప్పందం కోసం గత ఏడాదికాలంగా ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆయన రాజస్థాన్ రాష్ట్రాన్ని సందర్శించి సోలార్ ప్లాంట్లకు అనువైన ప్రదేశాలను అన్వేషించి రావడం జరిగింది. సింగరేణి సంస్థకు పటిష్టమైన ఆర్థిక పునాది మరియు భవిష్యత్తును కల్పించడం కోసం ఈ ఒప్పందం కీలకంగా మారనుంది.

# రేవంత్ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలే

సవాల్ విసిరారు. హైదరాబాద్ లో నేడు మీడియాతో మాట్లాడుతూ, తాను ఎంజాయ్ చేయడానికి దుబాయ్ వెళ్లానని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని, అయితే తన మిత్రుడి కూతురు పెళ్లి వేడుకకు వెళ్లానని చెప్పారు.. తాను ఫిబ్రవరి 21వ తేదీన దుబాయ్‌కి వెళితే 22 ఉదయం ఎస్ఎల్‌బీసీ ఘటన జరిగిందన్నారు.అయినా ప్రభుత్వంలో ఉన్న మీరు రెస్క్యూ పనులు చేయాలి. కానీ మమ్ములను అంటే ఎలా? అని రేవంత్ ను నిలదీశార్నె. గతంలో కూడా కాళేశ్వరం విషయంలో ఇలాగే మాట్లాడారని ఫైర్ అయ్యారు.. కాళేశ్వరంను తమకు అప్పగించండి చేసి చూపిస్తాం అంటే తోక ముడిచారని గుర్తు చేశారు.

ఇప్పుడు కూడా మీ వల్ల కాదు అంటే చెప్పండి.. మేము రెస్క్యూ చేసి చూపెడతాం. పది రోజులు అయినా డెడ్ బాడీలు ఇంకా బయటకు తీయలేదు. మృతదేహాలను బయటకు తీసిన తర్వాత కచ్చితంగా డీఎన్ఏ టెస్ట్‌లు నిర్వహించాలి. మేము వెళితే టన్నెల్ వరకు రానీయలేదు. కానీ బీజేపీ ఎమ్మెల్యేలు వెళితే మాత్రం దగ్గరుండి చూపించారు. ఎస్ఎల్‌బీసీ ఘటన విషయంలో ముఖ్యమంత్రికి సీరియస్‌నెస్ లేదు. అందుకే వనపర్తి రాజకీయ కార్యక్రమానికి వెళ్లి అక్కడ నుంచి ఎస్ఎల్‌బీసీ వెళ్లారు. ఈ విషయాలు అన్ని అసెంబ్లీలో ఎండగడతాం." అని హరీశ్‌రావు తెలిపారు.

**బాపూ క్షమించండి..రేవంత్ ది కురచబుద్ధి ..**

కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా, తుడిచేస్తా అనే కురచ బుద్ధితో ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి జాతిపిత గాంధీజీ కూడా టార్గెట్ అయినట్టున్నారని హరీశ్ రావు విమర్శించారు. గాంధీ పేరు చెప్పి రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకోవడమే తప్ప, ఆయన పట్ల, ఆయన సిద్ధాంతాల పట్ల కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి ఏమాత్రం గౌరవం లేదని మండిపడ్డారు. చెడు వినకు, చెడు చూడకు, చెడు మాట్లాడకు అనేది గాంధీ గారి సిద్ధాంతం అయితే, రేవంత్ రెడ్డిది చెడు విను, చెడు చూడు, చెడు మాట్లాడు అనే సిద్ధామని ధ్వజమెత్తారు. అడ్డగోలుగా అబద్ధాలు ప్రచారం చేయడానికి ఆయన అనుసరిస్తున్న మూల సూత్రం ఇదేనని విమర్శించారు. సికింద్రాబాద్ గాంధీ దవాఖాన ముందు ఉన్న విగ్రహాన్ని చూసుకోవడం చేదకానీ బాపు ఘాట్ పునరుద్ధరిస్తామని బడాయి కొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ ఆశయాలే పట్టని కాంగ్రెస్ పార్టీకి, గాంధీ విగ్రహం ఎలా కనిపిస్తుందన్నారు. నాడు ఎంతో ఆడంబరంగా ఆవిష్కరించుకున్న గాంధీ విగ్రహం.. నేడు నిర్వహణ లేక ఈ స్థితిలో ఉండటం బాధకరమని చెప్పారు. ఓ మహాత్మా మన్నించు అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# కృష్ణా జలాలను ఎపి తరలించుకుపోతున్నది..చర్యలు తీసుకోండి

చేపడుతున్నదని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. వెంటనే కేంద్ర జోక్యం చేసుకుని తమకు న్యాయ చేయాలని కోరారు.ఇప్పటికే ఎపి కృష్ణ నది జలాలను అక్రమంగా తరలించుకుపోతున్నదని, తాము ఎన్ని అభ్యంతరాలు చెప్పినా నీటి తరలింపు మాత్రం ఆగడం లేదని రేవంత్ చెప్పారు.సమ్మక్క సాగర్‌కు ఎన్‌వోసీ, సీతారామతో సహా తెలంగాణలో ఉన్న పలు ప్రాజెక్టులకు అనుమతులపై కేంద్ర మంత్రితో కూడా చర్చించినట్లు రేవంత్ ఈ మీటింగ్ అనంతరం మీడియాకు తెలిపారు.మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ, కృష్ణా జలాల్లో ఏపీకి కేటాయించిన దానికంటే ఎక్కువ నీరు తీసుకోకుండా అడ్డుకోవాలని కేంద్రానికి చెప్పామని.. తప్పని సరిగా జోక్యం చేసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. అలాగే.. ఏపీ ప్రభుత్వం చేపడుతోన్న బనకచర్ల ప్రాజెక్ట్ పై అభ్యంతరం వ్యక్తం చేశామని తెలిపారు. గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదని.. మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం ఎందుకు అభ్యంతరం చెపుతోందని ప్రశ్నించారు.కృష్ణా, గోదావరి జలాల్లో మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే వాళ్ల ప్రాజెక్టులను అంగీకరిస్తామని తేల్చి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన ఎలాంటి డీపీఆర్ ఏపీ ప్రభుత్వం ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారనన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపుపైనా మంత్రితో చర్చించామని తెలిపారు. అలాగే.. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు ఇవ్వాలని అడిగామన్నారు.మొత్తం ఐదు ప్రాజెక్ట్?లకు నిధులు ఇవ్వాలని కోరామని చెప్పారు. ఏపీ, తెలంగాణ ఉమ్మడి ప్రాజెక్టులపై టెలిమెట్రీలను త్వరగా ఏర్పాటు చేయాలని అడిగాం.. టెలిమెట్రీల ఏర్పాటుకు అవసరమైతే ఏపీ వాటా భరిస్తామని చెప్పామని పేర్కొన్నారు. దీంతో పాటుగా కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇవ్వాలని కోరామని చెప్పారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇస్తే.. బ్యారేజ్ కుంగడానికి బాధ్యులైన వారిపై మేం చర్యలు చేపడతామని అన్నారు.

**కాంగ్రెస్ పెద్దలతో భేటి**

ఈ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలిసే అవకాశం ఉంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చించే ఛాన్స్ ఉంది. ఇవాళ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన విషయం తెలిసిందే. ఈ నెల పది వరకు నామినేషన్లకు గడువు ఉంది. దీంతో అభ్యర్థుల ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి ఫోకస్ పెట్టారు. ఎమ్మెల్సీ ఎవరెవరికి, ఏ సామాజిక వర్గానికి ఇస్తే బాగుంటుందని అంశంపై చర్చించే అవకాశం ఉంది.

# పాలకుల పాపం... వలస కార్మికులకు శాపం

ఈ ఘటనపై ప్రధాని హడావిడిగా ముఖ్యమంత్రితో ఫోన్‌లో మాట్లాడినట్టు సమాచారం తప్ప, టన్నెల్‌లో చిక్కుకున్నవారిని క్షేమంగా బయటకు తీసుకురావాలనే ఆలోచన కూడా కేంద్రం చేయట్లేదు. సొరంగ పనుల పట్ల నిర్లక్ష్యవైఖరిని అవలంభించి ఎనిమిది మంది కార్మికుల కుటుంబాల ఆర్తనాదాలకు కారణం మాత్రం ముమ్మాటికీ పాలకులదే. ఈ ఘటన జరిగిన తీరును చూస్తే పూర్తిగా నిర్లక్ష్యవైఖరితోనే జరిగిందని తెలుస్తున్నది. ఇప్పుడు ఆ కార్మికులు, వారి కుటుంబాలు ఏం కావాలి? ఇన్నేండ్లుగా ఈ పనుల్ని ఎందుకు నాన్చారన్నది ప్రశ్న. ఈ ప్రమాదానికి ఎవరు బాధ్యత వహించాలి. ఏ ప్రభుత్వానిది, ఏ ముఖ్యమంత్రిదో తేలాల్సిన అవసరం ఉన్నది.

**ప్రమాదానికి కారకులెవ్వరు?**

2014 ఎన్నికల సమయంలో కుర్చీ వేసుకుని మరీ కూర్చొని ఎస్ఎల్బీసీ పనులు పూర్తి చేయిస్తానని టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అచ్చంపేట సభలో వాగ్దానం చేశారు. కానీ రెండుసార్లు ముఖ్యమంత్రి అయినా పట్టించుకోలేదు. ప్రాజెక్టుకు తగిన నిధులూ కేటాయించలేదు. దీంతో ఎస్ఎల్బీసీ సొరంగం పనులు ముందుకు సాగలేదు. ప్రస్తుత ప్రభుత్వం ఆగిపోయిన పనులను ఈ ఏడాది ఫిబ్రవరిలో మొదలుపెట్టింది. పనుల్ని పర్యవేక్షించలేదు, సరైన జాగ్రత్తలు తీసుకోలేదు. దీంతో పనులు ప్రారంభమైన వారం రోజుల్లోనే సొరంగంలో కొంతభాగం కూలిపోయింది. కూలిపోయిన భాగం, సొరంగం పనుల్ని ముమ్మరం చేయడం ఒక భాగం.కానీ ఇప్పుడు కార్మికులు, వారి కుటుంబాల పరిస్థితిని తలచుకుంటేనే గుండె బరువెక్కుతున్నది. సొరంగం పనులు చేసే కార్మికులు స్థానికులు కాదు, వలస కూలీలు. పొట్టచేత బట్టుకుని ఉత్తర ప్రదేశ్, బీహార్, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, జమ్మూకాశ్మీర్ మొదలగు వివిధ రాష్ట్రా లకు చెందిన వాళ్లు. పనులు చేపట్టిన జెపీ కన్‌స్ట్రక్షన్ కంపెనీ కూడా ఢిల్లీది. సొరం గంలో ఊటనీరు ఉబికి వస్తుందని, పెచ్చులు రాలిపడు తున్నాయని కార్మికులు కంపెనీ దృష్టికి తీసుకుపోయి నప్పటికీ పట్టించుకోలేదని తెలుస్తున్నది. క్లిష్టమైన సొరంగం తవ్వకం సందర్భంలో జేపీ సంస్థ బాధ్యతతో పాటు ప్రభుత్వపర్యవేక్షణ ఉండాలి. కొన్నేండ్లుగా ఆగిపోయిన పనులను తిరిగి చేపట్టే ముందు ఊట నీరును గుర్తించి, జియోలాజికల్ భూగర్భ శాస్త్రవేత్తలను సంప్రదించవలసి ఉన్నా ఆ దిశగా ముందుచూపుతో వ్యవ



హరించపోవడంతో ఈ ప్రమాదం సంభవించింది. నిపుణుల సూచన మేరకు తగు జాగ్రత్తలతో పనులు ఆరంభిస్తే ఇంత పెద్ద ప్రమాదం జరిగేదే కాదు.

నాలుగు దశాబ్దాల నత్తనడక ఎస్ఎల్బీసీ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాల ప్రజలకు తాగునీరందించేందుకు అదేవిధంగా సూర్యాపేట, యాదాద్రి భువనగిరి ప్రాంతాలకు సాగునీరు కోసం 1978లో ఆనాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ఇంజనీరింగ్ నిపుణులతో ఒక ఉన్నతస్థాయి కమిటీని వేశారు. ఆ కమిటీ అధ్యయనం చేసి రెండేళ్ల తర్వాత నివేదిక అందజేసింది. కృష్ణా జలాల వినియోగానికి శ్రీశైలం నుండి నల్లగొండ జిల్లాకు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు, జిల్లాలోని 516 గ్రామాలకు హైదరాబాద్ జంట నగరాల తాగునీరు కోసం శ్రీశైలం ఎడమ కాలువ సొరంగ మార్గం తప్ప మరో అవకాశం లేదని తేల్చి చెప్పింది. 1982లో ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య 4.80 కోట్ల రూపాయలు మంజూరు చేసి అక్కమ్మ బిలం వద్ద శంకుస్థాపన చేశారు. అయినప్పటికీ పనులు చేపట్టకపోవడంతో స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు ముఖ్యంగా వామపక్షాలు నిరంతరం ఈ ప్రాజెక్టు గురించి ఉద్యమాలు, పోరాటాలు సాగించాయి. చట్టసభలో కూడా వామపక్ష పార్టీల ప్రతినిధులు ఒత్తిడి ఫలితంగా 1983లో ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హయంలో ఈ ప్రాజెక్టు తెరమీదకి వచ్చింది. ఈ క్రమంలో కుడిగట్టున పోతిరెడ్డిపాడు, ఎడమగట్టున శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్బీసీ) అంకురార్పణ జరిగింది. వరదలు వచ్చే సమయంలో శ్రీశైలం డ్యాం నీటి మట్టం 885 అడుగులకు పైగా చేరే అవకాశం ఉంటుంది.ఆ సమయంలో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులపాటు 30 టీఎంసీల నీటిని వినియోగించుకునే విధంగా 829 అడుగుల దిగువన గ్రావిటీ ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగు, తాగునీరందించే విధంగా ఎస్ఎల్బీసీని నిర్దేశించినా అనుకున్న విధంగా ఈ ప్రాజెక్టు నాలుగైదేండ్లలో పూర్తవుతుందని ప్రజలంతా ఆశపడ్డారు. కానీ దీని నిర్మాణానికి శ్రీకారం చుట్టి నాలుగు దశాబ్దాలు గడుస్తున్నా పూర్తిచేయక పోవడం సర్కార్ల నిర్లక్ష్యమేనని చెప్పాలి.

**ప్రాజెక్టు ఆలస్యంపెరుగుతున్న వ్యయం**

ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు నిర్మించాల్సిన ప్రాంతం నల్లమల్ల రాజీవ్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతం కావడం వల్ల పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణి సంరక్షణ, అటవీ పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని, భూమి ఉపరితలం నుంచి అర కిలోమీటర్ దిగువన సొరంగం తవ్వాల్సిన పరిస్థితి. అందుకు సంబంధించి పాలనాపరమైన అనుమతులు పొంది సొరంగమార్గ ప్రాజెక్టు పూర్తి కావడానికి దీర్ఘకాలం పడుతుందని, జంట నగరాల తాగునీటి సరఫరాతో పాటు నల్లగొండ జిల్లాకు తక్షణ ఉపశమనంగా కొంతమేర నీరందించేందుకు పుట్టంగండి వద్ద ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. దీనికి నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుంచినీరు తీసుకుని ఎత్తిపోతల ద్వారా నిర్వహిస్తున్నది. ఈ పథకం జంట నగరాలకు మాత్రమే బాగా ఉపయోగపడుతున్నది. కానీ నల్లగొండ జిల్లా ప్రజల అవసరాలకు సరిపడా నీరందడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో 2005 కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలందరూ కలిసి సమస్యను నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఎస్ఎల్బీసీ సర్వే రిపోర్ట్‌ని పరిశీలించి టన్నెల్ నిర్మాణానికి బడ్జెట్ కేటాయించారు. ప్రాజెక్టుకు సం బం ధించి తొలి అంచనా బడ్జెట్ 2,813 కోట్ల నుంచి 3,152 కోట్ల రూపాయలకు పెరిగింది. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో అది 4,387 కోట్ల రూపాయలకు మించింది. ఆలస్యమవుతున్న కొద్దీ ప్రాజెక్టు వ్యయం పెరిగిపోతున్నది.

**ప్రాణనష్టం లేకుండా పనులు పూర్తిచేయాలి**

ప్రమాదం జరిగిన వెంటనే రాజకీయ పక్షాలు విమర్శలు, ఆరోపణలు చేసుకుంటున్న సమయంలో కార్మిక, కర్షక పార్టీ అయిన సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా, రాష్ట్ర నాయకత్వాలు కలిసి ఎస్ఎల్బీసీని పరిశీలించి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకుంది. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి మరిన్ని వివరాలు సేకరించింది. కార్మికుల కుటుంబాలను ఓదార్చింది. వారికి అండగా ఉంటామని భరోసానిచ్చింది. కార్మికుల కుటుంబాలను ఆదుకుంటామని చెబుతున్న ముఖ్యమంత్రి ముందుగా దోషుల్ని గుర్తించాల్సిన అవసరం ఉన్నది. రేవంత్‌రెడ్డి 2026 జూన్ వరకు ఈ ప్రాజెక్టును పూర్తిచేస్తామంటున్నారు. మంచిదే, కానీ ప్రాణనష్టం లేకుండా సొరంగాన్ని పూర్తిచేయాలి. అన్ని విభాగాల అధికారులను సంప్రదించి, అంతర్జాతీయ సాంకేతికతను ఉపయోగించైనా కార్మికుల ప్రాణాలకు ప్రమాదం లేకుండా జాగ్రత్త లు తీసుకుంటూ ముందుకుసాగాలి. మిగిలింది పద్నాలుగు కిలోమీటర్లే గనుక నిరంతరం పనుల్ని పర్యవేక్షించి, కార్మికుల వెంట నడిచే టీమ్‌ను ప్రత్యేకంగా కేటాయించాలి. అప్పుడే ఫ్లోరైడ్ పీడిత గ్రామాల ప్రజలకు తాగునీరు, నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు, ఉమ్మడి నల్లగొండ ప్రజల దశాబ్దాల కల నెరవేరుతుంది

# ప్రజావాణికి 133 ఫిర్యాదులు

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు ఆదేశించారు.

సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 133 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు,ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో ఆర్ డి ఓ వాసు చంద్ర , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఉన్న దివ్యాంగుల భవనాన్ని ఉపయోగంలోకి తేవాలి

ఎంపీడీవో కు వినతి పత్రం ఇచ్చిన జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు పోతురాజు సుధీర్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా దివ్యాంగుల సంఘం పోతురాజు సుధీర్ ఆధ్వర్యంలో సోమవారం నవాబుపేట్ మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న దివ్యాంగుల బిల్డింగ్ ప్రారంభ చేయాలని ఎంపీడీవో కు వినతి పత్రం అందించామని అన్నారు.

నవాబ్ పేట మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న వికలాంగుల భవనాన్ని పునరుద్ధరించి వికలాంగులకు ఉపయోగకరంగా ఉండేవిధంగా అందుబాటులోకి తేవాలని పోతురాజు సుధీర్ అన్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం వికలాంగుల అవసరార్థం నిర్మితమై ఉన్న వికలాంగుల భవనం ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న కారణంగా మన మండల పరిధిలోని వివిధ సమస్యలపై చర్చించుకునేందుకు, సంఘం సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు మన మండల పరిధిలోని వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ రోడ్డు పక్కల సమావేశం ఏర్పాటు చేసుకునే దుస్థితి ఏర్పడిందని ఆవేదనను వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై తమరు వెంటనే స్పందించి ప్రభుత్వం వికలాంగుల అవసరార్థం నిర్మించిన వికలాంగుల భవనాన్ని వికలాంగులకు అందుబాటులోకి తీసుకువచ్చి భవనాన్ని ఉపయోగంలోకి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోదిన్,దనరాజు, శంకర్ పాల్గొన్నారు.

# కోటగుళ్లకు బంగారు అభరణాలు

## బహుకరించిన ఎన్ ఆర్ఐ దంపతులు





అక్షర విజేత, గణపురం:

గణపురం మండల కేంద్రంలోనికాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు రూ. ఒక లక్ష 21 వేల విలువైన రెండు బంగారు గొలుసులను గణపురం మండల కేంద్రానికి చెందిన అట్లూరి జగన్ మోహన్ రావు ఉదయలక్ష్మి దంపతుల కూతురు, అల్లుడు అమెరికాలోని కాలిఫోర్నియా షానోజ్ లో నివాసం ఉంటున్న ఉయ్యూరు రామకృష్ణ శిల్పా చౌదరి దంపతులు సోమవారం స్వామివారికి అమ్మవారికి బహుకరించారు. మొదట స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం బంగారు అభరణాలను స్వామివారికి అమ్మవారికి అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి బంగారు అభరణాలు అందజేసిన ఎన్ఆర్ఐ దంపతులకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# అత్యవసర సమయంలో రక్త దానం చేసి మానవత్వాన్ని ఏఆర్ కానిస్టేబుల్ సుధీర్

అక్షర విజేత సిద్ధిపేట



మంతూర్ గ్రామానికి చెందిన మహిళ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో ఏ పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న ఏఆర్ కానిస్టేబుల్ సుధీర్ వెంటనే స్పందించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వెల్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న ఆమె. యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కోట గుళ్ళలో భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి దంపతుల పూజలు



అక్షర విజేత,గణపురం:

గణపురం మండల కేంద్రంలోనికాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం భూపాలపల్లి ఎస్ఐ మచ్చ సాంబమూర్తి, సుచరిత దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దంపతులను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ ఐ సాంబమూర్తి జన్మదిన సందర్భంగా అర్చకులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



# పొనకంటి వెంకన్న శిరస్సున సుదర్శనం...ముంగిట రాజగోపురం



అక్షరవిజేత మామడ:

మండలం లోని పొన్కల్ గ్రామం లోని భక్తుల కొంగు బంగారం,కల్పతరువు ప్రాచీన గోదా సమేత శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరాలయం లో గత కొన్నేళ్లుగా నిర్మాణం లో వున్న రాజగోపురం నిర్మాణ పనులు మొత్తం పూర్తయ్యాయి. సుమారు ముప్పది లక్షల అంచనా వ్యయం తో మూడంతస్తుల లో నిర్మించిన రాజగోపురం ఆలయానికి అదనపు ఆకర్షణ.ఇక రాజగోపురం నిర్మాణ అనంతరం ప్రతిష్టాపన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లకు భక్తులు తమ శక్తి మేర భక్తి పూర్వకంగా



విరాళాలను అందజేస్తున్నారు. శుక్రవారం నుండి మొదలుకొని సోమవారం వరకు శ్రీ సుదర్శనచక్ర సహిత రాజగోపుర కలశ ప్రతిష్ట మహోత్సవములు అత్యంత వైభవంగా జరగనున్నాయి. తేది 08-03-2025 శనివారం ఉదయం ఎనిమిది గంటల నుండి యాగశాలా ప్రవేశం, శాంతిపాఠం, కలశ స్థాపన, ద్వార తోరణ ధ్వజ కుంభారాధన,అగ్నిప్రతిష్ఠ, అధివాస మూలమంత్ర హవనములు, నిత్య పూర్ణాహుతి, క్షీరాధివాసము, నివేదన హారతి... సాయంత్రం ఆరు గంటల నుండి శాంతిపాఠం, అధివాస మూలమంత్ర హవనములు, నిత్య పూర్ణాహుతి, వాస్తుహోమం, పర్యగ్నికరణము, జలాధివాసం, నివేదన హారతి.

తేది : 09-03-2025 ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి శాంతిపాఠం, ద్వార తోరణ ధ్వజ కుంభారాధన, మూర్తులకు పంచామృత స్నపనము, సుదర్శన శతక మూలమంత్ర హవనములు, ఛాయాధివాసము, నిత్య పూర్ణాహూతి నివేదన హారతి సాయంత్రం ఆరు గంటల నుండి శాంతిపాఠం, షోడష కళాన్యాస అధివాస హవనములు నిత్య పూర్ణాహుతి, ధాన్యాధివాస శయ్యాధివాసము, బింబన్యాస షోడష కళాన్యాసములు నివేదన హారతి..

తేది : 10-03-2025 సోమవారం ఏకాదశి తెల్లవారుజామున 04:00 గంటల నుండి గర్తన్యాసములు, ఉదయం 04-45 నిమిషములకు పుష్యమీ నక్షత్రయుక్త మకరలగ్న శుభాంశమున బ్రాహ్మీ సుముహూర్తమునమహాబలి ప్రదానం,నయనోన్మీలనం,శాంతిహోమం, మహా పూర్ణాహుతి, కలశోద్వాసన, మహాకుంభ ప్రోక్షణ, అనంతరం సుదర్శన పెరుమాళ్లకు ప్రథమారాధన మాలాధారణము, తదుపరి శ్రీ మహాలక్ష్మీ గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి శాంతికల్యాణ మహోత్సవం, నివేదన హారతి, మహదాశీర్వచనం, ఋత్విక్ సన్మానం తీర్థ ప్రసాద వితరణ ఉత్సవ పరిసమాప్తి.... ప్రతిష్ట సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు మారింగంటి రామచంద్రాచార్యులు,విజయసారథి, ఆలయ కమిటీ చైర్మెన్ ఇప్ప.రవీందర్ రెడ్డి మరియు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి 11రోజుల జైలు శిక్ష, 2000/- జరిమానా

అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, సిబ్బందితో కలిసి సిద్ధిపేట పట్టణంలో వాహనాలు తనిఖీ చేయగా, 11 మంది మద్యం సేవించి వాహనము నడుపుచుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నాడని రిపోర్టు రాగా సోమవారం రోజు సిద్ధిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ జరిపి 11 మందికి 15 వేల రూపాయల జరిమానా, ఒక వ్యక్తికి 11 రోజుల జైలు శిక్ష విధించారు.11 రోజుల జైలు శిక్ష పడిన అతని వివరాలు దున్నపోతుల పరుశరాములు తండ్రి వెంకటయ్య, వయస్సు 40 సంవత్సరములు, హనుమాన్ నగర్ సిద్ధిపేట పట్టణం.ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్,మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 12 మందికి రూ.18,500/- వేల రూపాయల జరిమానా

అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 12 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం రోజు సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు,న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 12 మందికి ? 18,500/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## కుర్తివాడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయంపాలన

ప్రతిభకనబర్చిన విద్యార్థులను అభినందించిన హెచ్ఎం శ్రీనివాసరావు



అక్షరవిజేత,పాపన్నపేట

పాపన్నపేటమండల పరిధిలోని కుర్తివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా దీక్షిత, జిల్లా కలెక్టర్ గా రమ్య, అడిషనల్ కలెక్టర్ గా ఇమ్రాన్, ఆర్జెడిగా కావ్య శ్రీ, డీఈవోగా సతీష్, ఎంఈఓ గా శ్రీహారిక, ప్రధానోపాధ్యాయులుగా అభినయ్,విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చరీ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ 2025 పోటీలలో రెండవసారి బంగారు పతకం సాధించిన రశ్మిత రెడ్డి

అక్షర విజేత సిద్ధిపేట



సిద్ధిపేటకు చెందిన చిరుకోటి రశ్మిత రెడ్డి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ ఛాంపియన్ షిప్-2025 02-తారీకు 03-నెల 2025 నాడు సంగారెడ్డి కొల్లాపూర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన పోటీలలో రెండవసారి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించింది.సంగారెడ్డి జిల్లా కొల్లూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మైదానంలో తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో వివిధ జిల్లాల నుంచి ఆర్చరీ క్రీడాకారులు పాల్గొన్నారు. అయా జిల్లాల స్థాయిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో ఈ పోటీలను నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి హాజరైన 31 మంది క్రీడాకారులతో పోటీ పడిన రశ్మిత రెడ్డి, ఆర్చరీ చాంపియన్షిప్లో రెండవసారి, మొదటి స్థానంలో నిలిచి స్థానంలో నిలిచింది. బంగారు పతకాన్ని సాధించి మార్చ్ 20 నుండి 29 వరకు ఆంధ్రప్రదేశ్ గుంటూరులో జరుగు నేషనల్ లెవెల్ పోటీలకు సెలెక్ట్ కావడం జరిగింది. రంగారెడ్డి జిల్లాలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో రశ్మితారెడ్డి 9వ తరగతి చదువుతోంది. తెలంగాణ క్రీడా పాఠశాలలో తనకు ఇష్టమైన ఆర్చరీ క్రీడలో అక్కడి ఉపాధ్యాయులు, స్పోర్ట్స్ కోచ్ డాక్టర్ రవిశంకర్ సాయంతో మెళకువలు నేర్చుకుంది. పాఠశాల, మండల, జిల్లా స్థాయి పోటీలలో అర్చరీలో ప్రతిభ కనబరచడంతో రశ్మిత రెడ్డిని రాష్ట్రస్థాయి పోటీలకు నిర్వాహకులు ఎంపిక చేశారు.రశ్మిత రెడ్డి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని రెండవసారి బంగారు పతకం సాధించింది. ప్రోత్సహించిన పాప తండ్రి హోంగార్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి,మరియు వారి కుటుంబ సభ్యులను అభినందించారు.రాబోవు రోజులలో జాతీయస్థాయిలో ఆర్చరీలో బంగారు పతకం సాధించి జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు.

# సిద్దిపేట జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగు 43 కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ 2023 సెక్షన్ అమలు

### పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్



అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపిఎస్ అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ 05-తారీకు 03-నేల 2025 నుండి 25-తారీకు 03-నెల 2025 వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సిద్దిపేట్ జిల్లాలో వున్న 43 పరీక్ష కేంద్రల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ 2023 సెక్షన్ విదించనైనది,05 తారీకు- 03-నెల2025 నుండి 25-తారీకు03-నెల2025 వరకు ఉదయం 07:00 నుండి మధ్యాహ్నం 2:00 గం: వరకు అమల్లో ఉంటుంది. మరియు పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, మరియు పోలీస్ స్టేషన్లో నుండి పరిక్ష పత్రం పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారుల కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని,మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కమిషనర్ సూచించారు.

# ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం





అక్షర విజేత కృష్ణ

కృష్ణా మండలం లోని ముడుమాల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు స్వయం సుపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది అని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అధికారులు గా, ప్రజా ప్రతినిధులు గా,ఉపాధ్యాయులుగా పాఠశాలలో ఒకరోజు విధులు నిర్వహించి ఎంతో సంతోషం పొందారు కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్ మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇష్టంతో కష్టమైన సరే భవిష్యత్తులో వివిధ రంగాలలో విద్యార్థులు ఎదిగి ఉన్నత పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాం బాల్య దశ నుండి విద్యార్థుల్లో సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికి తీయాలనే ఆలోచనతో పాఠశాల స్థాయిలోనే అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం అని అన్నారు స్వయం పరిపాలనా దినోత్సవం లో భాగంగా పాఠశాల వివిధ పోస్టుల హెూదాల్లో క్రమశిక్షణతో చాలా హుందాగా వ్యవహరించారను అన్నారు పాఠశాల ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉద్యోగాలు సంపాదించి ప్రజలకు సేవ చేయాలని ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇష్టంతో కష్టమైన సరే భవిష్యత్తులో వివిధ రంగాలలో విద్యార్థులు ఎదిగి ఉన్నంత పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాం అని అన్నారు బాల్య దశ నుండి విద్యార్థుల్లో సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికి తీయాలనే ఆలోచనతో పాఠశాల స్థాయిలోనే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని నాయకత్వ లక్షణాలను అభివృద్ధి పరిచేందుకు క్రమశిక్షణను పెంపొందించేందుకు స్వయం పరిపాలన దినోత్సవం దోహద పడుతుందని విద్యార్థుల్లో ఒక ఆకాంక్షను ఏర్పరుస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ గా ఎం. అర్చన, జిల్లా విద్యాశాఖ అధికారి గా ఇ. వివేకానంద గౌడ్, ఎంఈఓ గా బి అశ్విని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా మహేశ్వరి, ఉపాధ్యాయు లు గా గణేష్, నగేష్, అర్చన, నవిత, శ్రీవాణి, సిద్దు, కామృద్దీన్ తదితరులు ఆకట్టుకున్నారు.

ఈ కార్యక్రమంలో

పాఠశాల ఉపాధ్యాయ బృందం కుర్మయ్య, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్, గాయత్రి, మీనా కుమారి , రమేష్, తిమ్మప్ప, ఖలీం పాల్గొన్నారు.

# విద్యార్థులను వేధిస్తున్న వైస్ ప్రిన్సిపల్

- అస్తవ్యస్తంగా మారిన సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు
- వేధింపులు తట్టుకోలేక స్కూల్ బిల్డింగ్ పైనుంచి
- దూకిన 10వ తరగతి విద్యార్థిని తబిత
- తబిత తో ఫోన్ లో మాట్లాడిన అసెంబ్లీ స్పీకర్
- విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామన్న స్పీకర్





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

గత నెల 23న పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. ఈ క్రమంలో తోటి విద్యార్థినితో కలిసి ఒకే ప్లేట్ లో తబిత భోజనం చేయడాన్ని చూసిన వైస్ ప్రిన్సిపల్ స్రవంతి తబితను అందరి ముందు నీ పద్ధతులు మార్చుకోవాలని, ఇలాగే ఉంటే పై చదువులు చదవలేవని మందలించింది. అంతేకాకుండా తబిత స్నేహితులను సైతం మీరు తబితతో స్నేహం చేస్తే చెడిపోతారని చెప్పడంతో వారు వెళ్లి తబితతో అదే విషయం చెప్పారు. అది విన్న తబిత తట్టుకోలేక డార్మెంటల్ లోని మొదటి అంతస్తు నుండి దూకింది. తీవ్ర గాయాలు అవడంతో పాఠశాల సిబ్బంది ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స చేయించి సమాచారాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సమాచారాన్ని అంతా పాఠశాల సిబ్బంది గోప్యంగా ఉంచారు. ఇన్ని రోజులు విద్యార్థికి చికిత్స చేయించిన తల్లిదండ్రులు సోమవారం పాఠశాలకు వచ్చి వైస్ ప్రిన్సిపల్ అయినటువంటి స్రవంతిని ప్రశ్నించారు. అయినప్పటికీ మీ పాపదే తప్పు ఉందని అనడంతో విద్యార్థి సంఘాలను ఆశ్రయించడంతో పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు.ఇంత పెద్ద సంఘటన జరిగినప్పటికీ జిల్లా స్థాయి అధికారులు ఎవ్వరు పాఠశాలను సందర్శించకపోవడం గమనార్హం చివరగా రాజకీయ నాయకులే జోక్యం చేసుకొని బాధితురాలి తల్లిదండ్రులను పాఠశాల ఉపాధ్యాయులను కూర్చోబెట్టి మాట్లాడారు. విద్యార్థినితో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. పాఠశాల ప్రిన్సిపల్ తో సైతం మాట్లాడిన స్పీకర్ ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూసుకోవాలని చెప్పారు.

# సకాలంలో పన్నులు చెల్లిందాం పట్టణాభ్యివృద్ధికి తోడ్పడదాం





అక్షర విజేత సిద్దిపేట

పట్టణ ప్రజలంతా కూడా పన్నులు సకాలంలో చెల్లించాలని కమిషనర్ అశ్రిత్ కుమార్ సూచించారు. ఇందులో భాగంగా పట్టణంలోని పలు భవనాలు మరియు కమర్షియల్ భవనాలు యొక్క పన్ను చెల్లించాలని నేరుగా కమిషనర్ శ్రీకాంత్ ఆర్ ఓ,బాలకృష్ణ యు డి ఆర్ ఐ లతో నేరుగా వెళ్లి పన్నులు వసూలు చెపించటం జరిగింది. 7 -2-114 %శీ% 117 భవనం యొక్క పన్ను 58583 , 7-2-111 %శీ% 113 భవనం యొక్క పన్ను 75912 రూపాయలను వసూలు చేపించటం జరిగింది. వైభవం షాపింగ్ మాల్ యొక్క ట్రేడ్ లైసెన్స్ నీ తనిఖీ చేశారు. అదేవిధముగా ఇంటి మరియు నీటి పన్ను కలెక్షన్ తప్పని సరిగా మార్చి 31 వరకు 100% పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. మరియు సిద్దిపేట పట్టణంలో వ్యాపారాలు నిర్వహిస్తున్నటువంటి ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పట్టణ ప్రజలు మరియు వ్యాపారస్తులు తమ ఇంటి మరియు నల్లా పన్నులు మరియు ట్రేడ్ లైసెన్స్ పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాన్నారు. పన్నులు సకాలంలో చెల్లించి అపరాద రుసుము బారిన పడకుండా ఉండాలన్నారు.

# సిద్ధిపేటలో సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్



అక్షర విజేత సిద్దిపేట

జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ యాసంగి 2024-25 సీజన్‌లో సిద్దిపేట జిల్లాలో 11,193 ఎకరాల్లో సన్‌ఫ్లవర్ సాగు జరిగిందని.అంచనా ఉత్పత్తి 7, 436.32 మెట్రిక్ టన్నులు ఎమ్ టీ ఎస్,కాగా,సగటు దిగుబడి 6.64 క్వింటాళ్లు ఎకరానికి నమోదైందని తెలిపారు.ప్రస్తుత సీజన్ అంచనా ఉత్పత్తిని పరిగణనలోకి తీసుకుని,సిద్ధిపేట, హుస్నాబాద్, బెజ్జంకి,గజ్వేల్,తొగుట,చిన్నకోడూరు, అక్కన్నపేట మండలాల్లో సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ కేంద్రాలను స్థానిక సహకార సంఘాలు పి ఎ సి ఎస్ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా నేటి నుండి కార్యకలాపాలు ప్రారంభిస్తున్నామని తెలిపారు.రైతులు తమ సన్‌ఫ్లవర్ పంటను కనీస మద్దతు ధర ఎం ఎస్ పి ?7,280/- కు మాత్రమే విక్రయించాలి. ప్రామాణిక నాణ్యత ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలు పాటిస్తూ,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు.రైతులు తమ సన్‌ఫ్లవర్ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఎం ఎస్ పి ధరకు మాత్రమే విక్రయించాలని,వ్యాపారులకు తక్కువ ధరకు విక్రయించకుం డ,ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిఎం మార్క్ఫెడ్ క్రాంతి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా సహకార అధికారి నాగమణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

అక్షరవిజేత,పాపన్నపేట



ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి...గ్రామానికి చెందిన గంగన్నోల్ల రత్నయ్య (55) కూలీ పనులు చేసుకుంటున్నాడు.ఆదివారం రాత్రి ఇంట్లో భోజనం చేసి అదే గ్రామంలో తన కూతురి ఇంటి వద్ద ఎవరు లేకపోవడంతో కూతురు ఇంట్లో నిద్రించేందుకు వెళ్లాడు.సోమవారం ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో స్థానికులు చూడగా రత్నయ్య ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.కుటుంబీకులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.తన తండ్రి మృతిపై అనుమానం ఉందని కూతురు ఉషాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పేద వధువుకు పుస్తెమట్టెలు అందజేత



అక్షరవిజేత,పాపన్నపేట

పాపన్నపేట మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో తండ్రి లేని ఓ నిరుపేద వధువుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి పుస్తెమట్టెల నిమిత్తము నగదుగా రూ.10 వేల రూపాయలను ఎల్లపూర్ బిఆర్ఎస్ నాయకులు తాడేపు సోములు ద్వార అందజేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 11, మందికి రూ.16,000/- వేల జరిమానా

**డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష జరిమానా**

అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట త్రీటౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో రంగాధంపల్లి చౌరస్తా, పొన్నాల ఎక్స్ రోడ్, దుద్దెడ టోల్ గేట్ మరియ రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా 11 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం రోజు సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 11 మందికి ? 16,000/-వేల రూపాయల జరిమాన విధించారు. ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష విధించారు.3 రోజుల జైలు శిక్ష పడిన అతని వివరాలు దున్నపోతుల.పర్శరాములు, తండ్రి. వెంకటయ్య. వయస్సు :36. కులం :వడ్డెర, వృత్తి :కూలీ, నివాసం :హనుమాన్ నగర్, సిద్దిపేట.ఈ సందర్భంగా త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ , మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# కార్మిక కుటుంబానికి రాణే మైత్రి అసోసియేషన్ ఆర్ధిక సహాయం



అక్షర విజేత గజ్వేల్ :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని రిమ్మనగూడ గ్రామానికి చెందిన మల్కగళ్ళ శివకుమార్ ప్రైవేట్ పరిశ్రమలో రోజువారి పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండేవారు. అతనికి భార్య ఊర్మిళ, ముగ్గురు కూతుర్లు ఇద్దరు కవలలు దివ్య, దీపిక మరో కూతురు అక్షయ ఉన్నారు. ఆకస్మికంగా అనారోగ్యానికి గురి కావడంతో తెలిసిన వివిధ హాస్పిటల్ లో తిరిగి చూపించగా చివరికి అతనికి నయం కానీ మహమ్మారి క్యాన్సర్ ఉన్నదని డాక్టర్లు చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో కుటుంబం వీధిన పడింది అప్పటికే అక్కడ ఇక్కడ అప్పులు తెచ్చి అతని వైద్యం కోసం ఖర్చు చేసి ఉన్నారు. పిల్లల చదువుల ఖర్చు కుటుంబ పోషణ భారంగా మారిన విషయం తెలుసుకొని రాణే మైత్రి అసోసియేషన్ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల చిరు ఆర్థిక సహాయం చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవతవాదులు, ప్రభుత్వము ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని వారి పిల్లల చదువులకు ఆర్దిక తోడ్పాటు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో రాణే మైత్రి అసోసియేషన్ సభ్యులు బండ్ల స్వామి,కాల్వ రవికుమార్, ఆర్ శ్రీనివాసరావు,ఎస్.వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఆర్ ఎస్ రుసుముపై 25% తగ్గింపు



అక్షర విజేత సిద్దిపేట

ఎల్ ఆర్ ఎస్ కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం వారి ఫీజులో 25% రాయితీ ప్రకటించిందని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ నెల 1న ప్రారంభమైన మినహా యింపు 30 వరకు కొనసాగుతుందని అన్నారు.

# మొదలైన సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు

**హరీష్ రావు ఎఫెక్ట్**
**సన్ ఫ్లవర్ రైతుల కష్టాలపై నిన్న ముఖ్యమంత్రికి**
**హరీష్ రావు లేఖ తక్షణమే దిగొచ్చిన సర్కార్**
**హరీష్ రావు లేఖతో రైతులకు దక్కిన గిట్టుబాటు ధర**

అక్షర విజేత సిద్దిపేట

పొద్దు తిరుగుడు పంట దిగుబడి ప్రారంభమైనప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం పై మార్చి రెండు ఆదివారం మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.మద్దతు ధర రూ 7280 ఉంటే కొనుగోలు కేంద్రాలు లేక రైతులు రూ. 5500 నుండి రూ. 6000 వరకు దళారులకు విక్రయిస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఒక క్వింటాలుకు 1000 రూపాయల చొప్పున నష్టపోతున్న రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హరీష్ రావు హెచ్చరించారు. ఆయన లేఖపై అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దిగివచ్చింది. సోమవారం రోజు మార్కెట్ యార్డులలో సన్ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మార్చి 2 ఆదివారం వరకు దళారులకు విక్రయించిన రైతులు నేడు రూ. 7280 రూపాయలకు మద్దతు ధర పొందేలా హరీష్ రావు కృషి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సన్ఫ్లవర్ పంట సాగు చేస్తున్న రైతులంతా ఈ పరిణామంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రమాదవశాత్తు చెరువులో మునిగి వ్యక్తి మృతి



**అక్షర విజేత, నందిపేట్ :**

నిజామాబాద్ జిల్లా నందిపేట్ గ్రామము పాతురుకు చెందిన నాగం రవి తండ్రి పేరు రాజన్న, వయసు 52 సంవత్సరాలు, పెయింటర్ గ జీవనం సాగిస్తున్నాడు ఆదివారం రోజున నందిపేట్ బైపాస్ రోడ్ లో గల ఊర చెరువులో గణేష్ విగ్రహాల ఇనుప స్టాండుల కొరకై చెరువులో దిగి ప్రమాదవశాత్తు చెరువు నీటిలో మునిగి చనిపోయినాడు మృతుని తండ్రి నాగం రాజన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించిన్నట్లు ఏం చిరంజీవి పేర్కొన్నారు.

# కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో ఉచితంగా కేసులను పరిష్కరించుకోవాలి




## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్.స్వాతి రెడ్డి

**అక్షర విజేత సిద్ధిపేట**

మార్చ్ 8వ తారీకు న జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కోర్టులోని తన ఛాంబర్ లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ ద్వారా అవసరమైన వారికి ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 8వ తారీకు న శనివారం దేశవ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని తెలిపారు. దానిలో భాగంగా సిద్దిపేట జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది అని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కృతంగా ఉన్న సివిల్ మరియు క్రిమినల్ కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ చక్కని మార్గం చూపిస్తుందని అన్నారు. ఈ లోక్ అదాలత్ ద్వారా భార్యా భర్తల విడాకుల కేసును మినహాయించి మిగతా ప్రతి ఒక్క సివిల్ కేసును రాజీ చేసుకోవడానికి వీలుంటుంది అలాగే నిర్దేశించిన కొన్ని క్రిమినల్ కేసులను కూడా రాజి ద్వారా పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో గత సంవత్సరం నిర్వహించిన లోక్ అదాలత్ లో 5505 కేసులను మొత్తం 25 వేల కేసులను పరిష్కరించడంజరిగింద, లోక్ అదాలత్ లో పరిష్కారమైన కేసులకు పూర్తి చట్టబద్ధత ఉంటుందని అన్నారు. ఈనెల 8వ తారీకు న నిర్వహించనున్న లోక్ అదాలత్ లో కక్షిదారులు అధికంగా పాల్గొని రాజి మార్గం ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

# నర్సరీ మొక్కల పెంపకంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి: ఎంపీవో



**అక్షరవిజేత మామడ:**

వేసవి ప్రారంభమైనందున నర్సరీ మొక్కల పెంపకంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని మామడ మండల పంచాయతీ అధికారి మంజుల పురం గంగ సాగర్ రెడ్డి అన్నారు. సోమవారం మామడ మండలంలోని రాయదారిలోని నర్సరీ, పొనికి వనం, షేగ్రిగెషన్ షెడ్డులను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డును తనిఖీ చేశారు. వందశాతం ఇంటి పన్ను వసూలు చేయాలని కార్యదర్శికి సూచించారు. ఇందులో పంచాయతీ కార్యదర్శి గీత రాణి, సిబ్బంది ఉన్నారు.

# గంగమ్మ తల్లి విగ్రహప్రతిష్టాపణలో ఎమ్మెల్యే రోహిత్ రావు



**అక్షరవిజేత,పాపన్నపేట**

పాపన్నపేట మండలం చిత్రియాల్ గ్రామంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో సోమవారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మ తల్లి ఆలయ పరిసరాల్లో ఎమ్మెల్యే సొంత నిధులతో వేసిన బోర్ మోటార్ ను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పి ప్రభాకర్ రెడ్డి, పి ప్రశాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి శ్రీకాంత్ అప్పు, ఆకుల శ్రీనివాస్, తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. మంభోజిపల్లి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాందారిపల్లి గ్రామానికి చెందిన థామస్ రెడ్డి, ఆయన కూతురు సత్య లను ఎమ్మెల్యే రోహిత్ రావ్ పరామర్శించారు.





# టాక్స్ చెల్లించని వాహనదారులు టాక్స్ చెల్లించాలి

## జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**



వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖలో ఫిబ్రవరి 2025 సంవత్సరం ఒక్క నెలకిగాను ట్యాక్స్ చెల్లించని 153 వాహనాలను సీజ్ చేసే 46,62,375 రూపాయల జరిమానాను ఒక్క నెలలోనే వసూలు చేయడం జిరిగిందని జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా ట్యాక్స్ చెల్లించని వాహనదారులు ఆన్ లైన్ లో లేదా మీసేవా ద్వారా ట్యాక్స్ చెల్లించాలని ఆయన తెలిపారు. ట్యాక్స్ చెల్లించనీ వాహనాల్లో ఎక్కువగా మధ్య, చిన్న వాహనాలు వాహనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఒక్క వాహనదారుడు తమ వాహనాన్ని వారి మొబైల్ నెంబర్ కి లింక్ చేసుకోవాలని, తద్వారా వాహనానికి సంభందించిన సమాచారం, ఫిటెనెస్, రెన్యువల్, టాక్సీ పేమెంట్స్ మొదలగు సమాచారం మొబైల్ ఫోన్ ద్వారా పోందవచ్చని అయన ఆ ప్రకటనలో తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత సిద్ధిపేట**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీస్ ఆధ్వర్యంలో "ఎంపవర్ హర్" కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు సిద్ధిపేటలో వాకథాన్ నిర్వహించారు. వాక్థాన్ ప్రాంతీయ కార్యాలయం వద్ద ప్రారంభమై యుబిఐ ప్రశాంతినగర్ బ్రాంచ్ వద్ద ముగిసింది. సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కరపత్రాలు పంచి, వివిధ బ్యాంకు ఉత్పత్తులను మహిళలకు వివరించారు. హైలైట్ చేయబడిన ఉత్పత్తులు ఉన్నాయి. బ్యాంక్ సేవింగ్ ఖాతాలు మరియు వాటి ప్రయోజనాలు, మైక్రో సేవింగ్స్, రిస్క్ మిటిగేషన్ ఎస్ హెచ్ జి

లింకేజీలు. నారీ శక్తి పథకం.

బీమా ఉత్పత్తులు, ఆరోగ్యం మరియు జీవిత బీమా. ముద్ర మరియు పీ ఎమ్ ఈ జి పి రుణ పథకాలు. ఎంఎస్ఎంఈ రుణ ఉత్పత్తులు. కార్యక్రమం లో స్థానిక బ్యాంకు మేనేజర్లతో పాటు . ఆర్హెచ్ఈ వికాస్,ఎల్డిఎం బి హరిబాబు,డివైఆర్ హెచ్ వీరరాఘవ,డివైఆర్ హెచ్ సంజయ్ చౌదరి సహాసీనియర్ అధికారులు పాల్గొన్నారు. మార్చు నాలుగు మంగళవారం రోజున మేము సిద్దిపేటలో మెగా ఎంఎస్ఎంఎస్ఇ, అవుట్రీచ్ క్యాంప్ను నిర్వహిస్తున్నాము,ఎంఎస్ఎంఈ,రుణగ్రహీత లం దరినీ ఆహ్వానిస్తున్నాము. విపంచి కళా నిలయంలో ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమం. ఈ ఔట్రీచ్ కార్యక్రమానికి హాజరుకావాలని మా విలువైన కస్టమర్లందరి నీ సాదరంగా ఆహ్వానిస్తున్నాము. ఇర్కోడు గ్రామంలో ప్రత్యేకంగా మహిళలు మరియు వృద్ధుల కోసం 05 తారీకు/02/నెల 2025 ఉదయం 9.00 గంటలకు ఒక మెడికల్ హెల్త్ క్యాంపును ఏర్పాటు చేస్తున్నాము కాబట్టి దయచేసి మా బ్యాంక్ కస్టమర్లు, గ్రామ ప్రజలందరూ అవకాశం కోసం ఉపయోగించుకోండి.




# పాపన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయంపాలన

**అక్షరవిజేత,పాపన్నపేట**

మండల కేంద్రమైన పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ గా ఆయేషా, అడిషనల్ కలెక్టర్ చరణ్ , డీఈవో గా కిరణ్ , ఎంఈఓ గా సభా, హెచ్ఎం గా సంతోష్, ఉపాధ్యాయులుగా ప్రవీణ్, కీర్తన, కావేరి ,చామంతి,శృతి అశ్విని, రాకేష్, ఫైజాన్, సోను, తదితరులు వ్యవహరించగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాహేశ్వర్, వెంకటేశం, అంజా గౌడ్, స్రవంతి ప్రవీణ్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి, కృష్ణకాంత్, మోహన్ రావు ,యాదయ్య, మంగ నర్సింలు, నింగప్ప, శ్రీహరి,రియాజ్,భట్టు నాగరాజు, రజిత, కవిత, ఇందిరా, పద్మ తదితరులు వారి పనితీరును పర్యవేక్షించారు. ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.



# ఎయిడ్స్ భారిన పడకుండా ఉండేందుకు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలి

## ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :**

సెక్స్ వర్కర్లు కారణాలేవైనా ఈ వృత్తిని ఎంచుకోని కుటుంబ పోషణ చేసుకోవడం జరుగుతుందని, కుటుంబ పోషణతో పాటు తమ ఆరోగ్య రీత్యా,కుటుంబ పోషణ కోసం ఆర్థిక సహాయం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వైద్య,ఉపాధి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు., అలాగే భవిష్యత్ తరాలు ఈ వృత్తిలోకి రాకుండా చూసుకునే బాధ్యత మీపై ఉందని ప్రముఖ వక్తలు పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడి లోని న్యూ అంబేద్కర్ భవన్ లో అంతర్జాతీయ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్ యాదవ్, ఆరోగ్యశాఖ హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు,డీపీఎం సుధాకర్,స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఇతర కారణాలతోనైనా ఈ వృత్తిలోకి రావడం జరిగిందన్నారు. ఈ వృత్తి ద్వారా మీ కుటుంబ బాధ్యత పోషణ చేస్తున్నప్పటికీ మీ ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలని సూచించారు. ఎయిడ్స్ భారిన పడకుండా ఉండేందుకు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే వైద్య శాఖ డీహెచ్ఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ప్రత్యేకంగా ఎయిడ్స్ పరీక్షల అంబులెన్స్ జిల్లా కలెక్టర్ జిల్లా ఆధ్వర్యంలో తీసుకురావడం జరిగిందన్నారు. అయితే ఈ అంబులెన్స్ ద్వారా పరీక్షలతో పాటు లైంగిక సమస్యలు ,కౌన్సిలింగ్ అలాగే ఇతర సమస్యలు ఓ ప్రణాళికాబద్ధంగా పరీక్షించడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వృత్తిపై ఆధారపడి బ్రతుకుతున్న వారి ఆరోగ్యల దృష్ట్యా జీవనోపాధి కోసం ఆర్థిక సహాయం కొన్ని లక్షల్లో వరకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా వ్యాపారాలు నడిపించుకునేందుకు కూడా ప్రత్యేక పథకం ద్వారా 50 వేల రూపాయల నుండి 5 లక్షల వరకు కూడా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తుందన్నారు. సమాజంలో అందరితోపాటు మీకు సమానమైన హక్కులు ఉన్నాయని మీ హక్కులను హరించే హక్కు లేదని ఇటీవలే సుప్రీంకోర్టు సైతం తెలియపరచడం జరిగిందన్నారు. జిల్లాస్థాయిలో ఇండస్ట్రీ విభాగం అనేది ఉంటుందని ఆ విభాగం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆర్థిక సహాయం పొందవచ్చునని తెలియజేశారు. అలాగే ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అధికారి సుధాకర్, నిజామాబాద్ అదిలాబాద్ క్లస్టర్ ప్రివెన్షన్ అధికారి మోయిజ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిషన్ 95 గురించి తెలియజేశారు. ఈ మిషన్ 95 అనేది హెచ్ఐవి ఉందా లేదా అనేది పరీక్షలు చేయడం అలాగే ఉన్నవారు ఎప్పటికప్పుడు మెడిసిన్ తీసుకోవడం జాగ్రత్తలు పాటించడం మరొకరికి సోకకుండా భవిష్యత్ తరాలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టార్గెట్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు జి ఎన్ ఎం బాలరాజ్,జి ఎన్ ఎం మౌనిక,కౌన్సిలర్ అన్విత అకౌంట్స్ అధికారి విజయ్ కుమార్,పారా లీగల్ వాలంటరీ జీవన్ రావు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్షర యాన్ బాలిక పురస్కారం అందుకున్న తడపాకల్ విద్యార్థి



**అక్షరవిజేత, ఏర్గట్ల :**

అక్షర యాన్ ఉమెన్స్ రైటర్ మహిళ ఫోరం వారు మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం సాహిత్య పరంగా పురస్కారాలను అందివ్వడం జరుగుతుంది. దానిలో భాగంగానే 2024-2025 సంవత్సరానికి గాను అక్షర యాన్ బాలిక పురస్కారాన్ని తడపాకల్ గ్రామానికి చెందిన ఇప్ప సౌమ్య హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నదని ప్రవీణ్ శర్మ తెలియజేశారు. సాహిత్యపరంగా సౌమ్య ఇప్పటికే అనేక కవితలు కథలు రాసి జాతీయస్థాయిలో బహుమతులు అందుకోవడమే కాకుండా బంగారు బాల్యం అనే కవితల పుస్తకాన్ని కూడా ఆవిష్కరించడం జరిగింది. ప్రస్తుతం ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతూనే సాహిత్యంలో రాణిస్తున్నది. సాహిత్య పరంగా చక్కటి ప్రతిభ కనబరుస్తున్న సౌమ్యను అక్షరయాన్ సంస్థ నిర్వాహకురాలు శ్రీమతి ఐనంపూడి శ్రీ లక్ష్మీగుర్తించి ఈ పురస్కారాన్ని అందివ్వడం జరిగింది.ఈ పురస్కారం కింద నగదు బహుమతి ప్రశంస పత్రాన్ని ఇవ్వడం జరిగింది. బాలికా పురస్కారం అందుకున్న సౌమ్యను తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు.

# అనుమతి లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామబాద్ నగరంలో విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా హోర్డింగ్ లు ఏర్పాటు చేస్తూ, ప్రచారాలు నిర్వహిస్తూ,అడ్మిషన్లకు పాల్పడుతున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ నిజామబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల మాట్లాడుతూ నగరంలో విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రీ ప్రైమరీ,హై స్కూల్,షిఫ్టింగ్ లో లేకుండానే భవన నిర్మాణాలు ,నిర్మాణ దశలో ఉండగానే అడ్మిషన్లు ఓపెన్ అంటూ అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతూ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులు మోసం చేస్తున్న ఉన్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలో అనుమతులు లేకుండా నడుస్తున్న స్కూల్ లపై విద్యాశాఖ అధికారులు కఠినమైన చర్యలు తీసుకొని వాటిని మూసివేయాలని వాటి ఓటింగ్ తొలగించాలని పర్మిషన్ లేకుండా ఏర్పాటు చేసిన బోర్డను తీసివేయాలని అలాంటి స్కూళ్లకు అనుమతులు ఇవ్వకూడదని ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఏ జిల్లా అధ్యక్షురాలు మేఘన,జిల్లా ఉపాధ్యక్షులు ప్రవళిక,జిల్లా సహాయ కార్యదర్శి హర్షిత,జిల్లా నాయకులు నిఖిత,స్నేహ ,వల్లి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లన్న కళ్యాణోత్సవంలో పాల్గొన వంటేరు ప్రతాప్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా ములుగు మండలం బండ మైలారం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ మల్లన్న కళ్యాణోత్సవం బండ్ల జాతరలో లో తాజా మాజీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, తాజా మాజీ పిఎసిఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి పాల్గొన్నారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ తిగుళ్ల అనిత కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ శంకరప్ప, యాదవ సంఘం సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలపై విద్యార్థులకి అవగాహనా

## మోటివేషనల్ ప్రోగ్రామ్

## ప్రతి విద్యార్థి బాల్యంలోనే ఒక లక్ష్యం పెట్టుకొని ఉన్నత స్థానాలకి ఎదిగేలా కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి



**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం మండలం తుమ్మలూరులోని జిల్లా పరిషత్తు ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు- మన బడి బృందం, అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి యాదగిరి,ఆధ్వర్యంలో

ప్రముఖ ఇంపాక్ట్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి విద్యార్థులకు పరీక్షలపై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.ఇంపాక్ట్ ఫౌండేషన్ సభ్యులు మరియు జేసీఐ లోకల్ ప్రెసిడెంట్ ప్రముఖ మోటివేషనల్ ట్రైనర్ లింగరాజు, మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తూ, అనుకున్న మార్కులు సాదించాలన్నారు.పదవతరగతి విద్యార్థులు భయం వీడి పరీక్షలు రాయాలన్నారు .ఉన్నత లక్ష్యాలని పెట్టుకొని, పట్టుదలతో ముందుకు వెళ్తే జీవితంలో అనుకున్నది సాధించోచ్చానరు.విద్యతో పాటు క్రమశిక్షణ చాలా ముఖ్యమని ప్రతి విద్యార్థి తమ గురువులు, తల్లితండ్రులు చెప్పిన మాటలు వింటూ మంచి క్రమశిక్షణతో మెలగాలన్నారు.

పూర్వ విద్యార్థి, ఇంపాక్ట్ ఫౌండేషన్ సభ్యులు అయినటువంటి యాదగిరి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏకగ్రాతతో






చదువుతూ మన తల్లితండ్రుల ఆశయాలని నెరవేర్చాలన్నారు.

విద్యార్థుల మొదటి అడుగు పాఠశాలలో ప్రారంభం అవుతుందని, కాబట్టి విద్యార్థులు చదువుని నిర్లక్ష్యం చేయకుండా అనుకున్న నిర్దేశాలని చేరుకోవాలన్నారు.

మన తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలు ఉన్నాయని, అలాగే మంచి నైపుణ్యమైన ఉపాధ్యాయులు ద్వారా విద్యని అందిస్తున్నారు కాబట్టి ప్రతి ఒక్కరు ఈ అవకాశాలని ఉపయోగించుకొని మంచి మార్కులు సాధిస్తూ మన పాఠశాలని మండలంలోనే ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దెల ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఇంపాక్ట్ ట్రైనర్స్ మాధవరెడ్డి, యాదగిరి, విద్యార్థులు పాల్గొన్నారు..

# ఏసీబీకి చిక్కిన జాయింట్ సబ్ రిజిస్ట్రార్ - 2

## స్వీపర్ ద్వారా లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు

### 10 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లాలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో జరుగుతున్న అవినీతి, అక్రమాల వ్యవహారం ఏసీబీ రైడ్ తో వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్ లోని జాయింట్ సబ్ రిజిస్ట్రార్-2 సి.హెచ్.శ్రీరామరాజు అతని కార్యాలయ స్వీపర్ రంగ్ సింగ్ ద్వారా రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిజామాబాద్ నగరంలోని ఓపెన్ ప్లాట్ ను రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్ రిజిస్ట్రార్ రూ.10 వేల లంచాన్ని డిమాండ్ చేశారు. డబ్బులు లంచం ఇవ్వలేని బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. నిజామాబాద్ ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యాలయంలోని స్వీపర్ ద్వారా లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఈ మేరకు ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఇరువురిని నాంపల్లిలోని ఏసీబీ న్యాయస్థానంలో హాజరుపరుస్తున్నట్లు డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపారు. లంచం కోసం వేదించే వారు సమాచారాన్ని ఏసీబీకి అందించాలని డీఎస్పీ కోరారు.

# ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రాములు అంతక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే!!



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని పిలుట్ల గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆ విషయం స్థానికులు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి తెలియజేశారు. తక్షణమే పిలుట్ల గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు చింత స్వామి, నాయిని దామోదర్ రెడ్డి, వార్డెన్ నరసింహారెడ్డి, బుర్ర పోచ గౌడ్, కమ్మరి సురేష్, సంద్రు సుదర్శన్, మరియు ఏపీవోఅనిల్ కుమార్, ఈసీ సురేందర్, టీఎ శ్రీనివాస్, యాదయ్య, రాజేష్, దన్ సింగ్, మన్సూర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షులు దామోదర్, మరియు మండలంలోని వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు అంతక్రియలో పాల్గొన్నారు.



# ప్రజా పాలనకు పాటల నిరాజనంలో కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్!!



**అక్షర విజేత, శివంపేట.**

శివంపేట మండలకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ రవీంద్ర భారతి స్టేడియంలో జరిగిన "ప్రజా పాలనకు పాటల నిరాజనం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించి, బిసి కులగణన చేసినందుకు ఏపూరి సోమన్న కళాబృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలనకు పాటల నిరాజనం కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన, భాగస్వాములు అయిన వారు అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మంచి చదువుతోనే పేదరికం పోతుంది కెఎల్ఆర్

## భవిష్యత్ తరాలతోనే భావిభారతం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

## గొప్ప ఆలోచనలే గొప్ప వ్యక్తులను తయారు చేస్తాయి








**అక్షర విజేత మహేశ్వరం**

నైపుణ్య శిక్షణలో లీడ్ ఇండియా అధినేత సూచనలు.

మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం కన్న కలలను నిజం చేయాలంటే నేటి విద్యార్థులు భవిష్యత్ పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యక్తులుగా మారాలని మాజీ ఎమ్మెల్యే, లీడ్ ఇండియా అధినేత శ్రీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఆకాంక్షించారు.

సిద్దిపేట జిల్లా కుకునూర్ మండలం యల్లాయిగూడలోని విజయలక్ష్మీ మెమోరియల్ స్టోన్ బ్రిడ్జి స్కూల్ లో జరిగిన నైపుణ్య శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై.. విద్యార్థులకు పలు సూచనలు చేశారు కేఎల్ఆర్.

పేదరికం పోవాలన్నా చదువు ఒక్కటే మార్గమని లక్ష్మారెడ్డి, సూచించారు. గొప్ప గొప్ప చదువులు చదివి విదేశాలకు పోకుండా మన దేశానికి సేవ చేసి... అగ్రదేశాల నిపుణులు సైతం భారత్ కు వచ్చి పని చేసేలా చేయాలని భవిష్యత్ తరాలకు లక్ష్మారెడ్డి సూచించారు.

స్కూల్ లో తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచితంగా విద్యనందించటం అభినందనీయమని యాజమాన్యాన్ని కిచ్చెన్న కొనియాడారు.విజయానికి పేదరికం అడ్డుకాదన్న కేఎల్ఆర్... మంచి ఆలోచనలు, పాజిటివ్ థృక్పథంతో ముందు వెళ్లాలని సూచించారు. ఏదైనా సాధించాలన్న తపన చిన్నతనం నుంచే ఉండాలని.. దానిపై ధ్యాస పెట్టి రోజూ మననం చేసుకోవాలని... పుస్తకాల్లో రాసుకోవాలని విద్యార్థులకు కిచ్చెన్నగారు తెలిపారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సైతం వారిలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి ఆదిశగా ప్రోత్సాహించాలని కేఎల్ఆర్, కోరారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా ప్రతినిధులు, స్కూల్ యాజమాన్యం, టీచర్లు పాల్గొన్నారు. కేఎల్ఆర్, ట్రస్ట్ ద్వారా ఉచితంగా లక్షల మంది విద్యార్థులకు లీడ్ ఇండియా నైపుణ్య శిక్షణ



ఇవ్వటం సంతోషమని టీచర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

# 100 డిగ్రీల వేడిలో ఉడికించిన చికెన్ ను తినడం వల్ల బర్డ్ ఫ్లూ సోకే అవకాశం లేదని ప్రజలకు అవగాహన




**బర్డ్ ఫ్లూ భయాలను తొలగించేందుకు చికెన్ ఎగ్స్ మేళా**
**3000 వేల కోడి గుడ్ల 300కేజీల చికెన్ పకోడిను ఉచితంగా పంపిణి**
**కోకాపేట లోని రాంరెడ్డి చికెన్ సెంటర్ నిర్వాహకులు,**
**రెగటి ఎలందర్, బన్నీ**




**అక్షర విజేత రాజేంద్రనగర్**

ప్రజల్లో నెలకొన్న బర్డ్ ఫ్లూ భయాలను తొలగించేందుకు గండిపేట మండలం కోకాపేట గ్రామంలోని రాంరెడ్డి చికెన్ సెంటర్ నిర్వాహకులు

రెగటి ఎలందర్, బన్నీ,300 కేజీల చికెన్ ఫ్రై,3000 వేల కోడి గుడ్లను ఉచితంగా పంపిణి చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బర్డ్ ఫ్లూ,పై వివిధ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను చూసి ప్రజలు చికెన్ తినేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదన్నారు.చికెన్ ఉడికించి తింటే ఎలాంటి భయం లేదన్నారు.లేనిపోని ఆరోపణలు నమ్మవద్దన్నారు. చికెన్ మేళాకు అనూహ్య స్పందన లభించిందన్నారు.

100 డిగ్రీల వేడిలో ఉడికించిన చికెన్ ను తినడం వల్ల బర్డ్ ఫ్లూ సోకే అవకాశం లేదని ప్రజలకు అవగాహన కల్పించడమే,ఈ మేళా లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఇంట్లో గుడ్లు,కోడి మాంసాన్ని 100లీ డిగ్రీల వరకు ఉడికించిన కారణంగా,ప్రజలు ఎలాంటి భయంలేకుండా స్వేచ్ఛగా చికెన్ తినవచ్చని స్పష్టం చేశారు.



# అసంపూర్తిగా ఉండి ప్రారంభానికి నోచుకోని వసతులు లేని బిల్డింగ్‌లోకి విద్యార్థులను పంపము అధికారుల తీరుపై పేరెంట్స్ ఆగ్రహం





అక్షరవిజేత, పాపన్నపేట

అసంపూర్తిగా ఉండి ప్రారంభానికి నోచుకోని పూర్తిస్థాయిలో కనీస వసతి సౌకర్యాలులేని అంగన్వాడి బిల్డింగ్ లోకి విద్యార్థులను పంపి, ఎందుకు అవస్థలకు గురిచేస్తారని పాపన్నపేట అంగన్వాడీ కేంద్రం 2 విద్యార్థుల తల్లిదండ్రులు

సంబంధిత అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భవనం పునాది నుండి గోడల మధ్య గ్యాప్ ఉందని, కనీసం నీటి వసతి సౌకర్యం లేదని, అంగన్వాడీ టీచర్ వయస్సు 63 అని, నీరు తెచ్చుకోవాలన్న 500 మీటర్లు దూరం వెళ్లాలని, కనీసం అంగన్వాడీ కేంద్రంలో ఆయా సైతం లేరని, అంగన్వాడీ కేంద్రంలో సైతం సమస్యలు తిష్టవేసిన సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పేరెంట్స్ ఆరోపిస్తున్నారు. పూర్తిస్థాయిలో వసతులు కల్పించిన తర్వాతే నాణ్యమైన భవనంలోకి విద్యార్థులను మార్చాలని కోరుతున్నారు. ప్రజాప్రతినిధులచే ప్రారంభానికి నోచుకోని, అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రం భవనంలోకి విద్యార్థులను ఎలా మారుస్తారని పేరెంట్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అసంపూర్తిగా కనీస సౌకర్యాలు లేకుండా వివిధ సమస్యలతో ఉన్న నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని పూర్తిస్థాయిలో నిర్మించకున్నా అధికారులు ఎలా హ్యాండ్అవర్ చేసుకున్నారని, కాంట్రాక్టర్ తో ఏమైనా కుమ్మక్కయ్యార అని పేరెంట్స్ ఆరోపిస్తున్నారు.



# చలో విద్యుత్ సౌదాలో పాల్గొన్న కార్మికుల వేతనాల కోతపై ఫిర్యాదు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

టీవీఎసీ జేఏసీ తలపెట్టిన చలో విద్యుత్ సౌదా కార్యక్రమానికి హాజరైన విద్యుత్ కార్మికుల వేతనాల నుంచి రూ.13 వేలు కోత విధించడంపై నిజామాబాద్ విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవీంధర్ ను నాయకులు కలిశారు. మార్చి 20 నుంచి 28 వరకు తొమ్మిది రోజుల పాటు జరిగిన చలో విద్యుత్ సౌదా కార్యక్రమంలో పాల్గొన్న కార్మికుల వేతనంలో కోతలు విధించడం వల్ల వారు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జాయింట్ సెక్రటరి సింగిరెడ్డి చంద్రారెడ్డి ఎస్ ఈతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. దానిపై సానుకూలంగా స్పందించిన ఎస్ఈ రవీంధర్ ఎన్ వోసీ అప్లయ్ చేయాలని డిఈలతో మాట్లాడి వేతనాలు సవరించి ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కనకరాజు ,కరుణాకర్ , టీవీ ఏసి జెఏసి నిజామాబాద్ జిల్లా కన్వీనర్ బట్టు గంగాధర్, వర్కింగ్ చైర్మన్ నరేష్ ,వైస్ చైర్మన్ తామస్,నిజామాబాద్ డివిజన్ చైర్మన్ రతన్ సింగ్,డిచ్పల్లి డివిజన్ చైర్మన్ రవీందర్,రాజేష్ ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం !

## బీసీ రాష్ట్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్ !!



అక్షర విజేత, శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన రెండు కుటుంబాలు మరణించిన విషయం తెలుసుకున్న బీసీ రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. జోగు రాములు వారి మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. అలాగే మన గ్రామానికి అపూర్వమైన సేవలందించి అందరి గుండెల్లో చిరుప్రాయంగా నిలిచిన పారిశుద్ధ కార్మికురాలు రెడ్డిపల్లి రామవ్వ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజిఆర్ అధ్యక్షులు కుమ్మరి నాగరాజు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య . బండారి సాయికిరణ్ గుల్లయ్య గారి కిష్టయ్య బోను లింగం పిల్లి సత్తయ్య బోను శ్రీనివాస్ కొత్తపల్లి నాగరాజు బండారి శ్రీకాంత్ ఆంధ్ర వెంకటేష్ . తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతలు తీసుకున్న జాతీయ పసుపు బోర్డు సెక్రెటరీ భవానీ



అక్షర విజేత ,నిజామాబాద్ ప్రతినిధి

: జాతీయ పసుపు బోర్డు సెక్రటరీగా నియమించబడ్డ ఐఏఎస్ అధికారిని భవాని సోమవారం నిజామాబాద్ లోని జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. బాధ్యతలు తీసుకున్న వెంటనే జక్రాన్ పల్లి మండలంలోని మనోహరాబాద్ లో గల జేఎంకేపిఎం రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన పసుపు ఆధారిత పరిశ్రమను బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి తో కలిసి సందర్శించారు. మూడు కోట్ల వ్యయంతో ఆత్మ నిర్భర్ భారత్ పథకంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 600 కు పైగా రైతులు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం పరిశ్రమలో తయారుచేసిన పసుపు పౌడర్ ని ఆసక్తిగా పరిశీలించారు. ఇలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల పసుపు రైతులకు మేలు కలగడమే గాక, స్థానిక యువతకి పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభించే ఆస్కారం ఉందన్నారు. అనంతరం కమ్మర్ పల్లి మండల కేంద్రంలో గల పసుపు పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను శాస్త్రవేత్త మహేందర్ రెడ్డి వివరించారు. వీరి వెంట స్పైసెస్ బోర్డ్ డిప్యూటీ డైరెక్టర్ సుందరేశన్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# వివాహిత అదృశ్యంకేసు నమోదు!!

అక్షర విజేత ,శివంపేట.



శివంపేట మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామానికి పవిత్ర ( 19) సంవత్సరాల వివాహిత అదృశ్యమైంది. పోలీసుల వివరాల ప్రకారం మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పవిత్ర (19) అనే వివాహిత సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల వద్ద ఎక్కడ వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తోటి కార్మికునికి అండగా ఉంటాం



## తోటి భావన నిర్మాణ కార్మికులు

అక్షర విజేత గజ్వేల్ :

జగదేవపూర్ గ్రామం లోని నాభి నగర్ గ్రామానికి చెందిన బిఎన్ ఆర్ కే ఎస్ కార్మికుడు కొంపల్లి జహంగీర్ వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న స్థానిక తోటి కార్మికులు రాగుల రవి,భీమరి పెద్ద జహంగీర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఆ కుటుంబానికి 5000రూపాయలు 50 కిలోల సన్న బియ్యం అందజేశారు.

వారితోపాటు ఆ కుటుంబానికి మేమున్నామంటూ బిమరి చిన్న జహంగీర్ తన సొంతంగా 2000రూపాయలు అలాగే ఇప్ప నర్సింలు 1000రూపాయాలు సదల కొండయ్య 25 కిలోల బియ్యం అందజేసి తోటి కార్మికుని కుటుంబానికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తోటి కార్మికుడు కొంపల్లి జహంగీర్ గుండెపోటు తో మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం అని పేర్కొన్నారు. మా తోటి మిత్రుడి కుటుంబానికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. మనం సంపాదించిన దాంట్లో నేను తృప్తి ఒక తోటి కార్మికునికి సేవ చేయడంలోనే సంతృప్తి ఆనందం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తోటి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఎల్లమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామ్ రెడ్డి!!

అక్షర విజేత ,శివంపేట.



శివంపేటమండల కేంద్రంలోని పోతులబొగుడ గ్రామానికి చెందిన చాకలి ఎల్లమ్మ అకస్మాత్తుగా ఈరోజు ఉదయం మరణించడం జరిగింది ఈ విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రజల ఆపద్బాంధవుడు శివంపేట్ మండల్ పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామ్ రెడ్డి వారి కుటుంబానికి తన సొంత నిధులతో 5000 రూపాలు ఆర్థిక సహాయం తన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మంద ప్రవీణ్, దప్పు నర్సింలు, చాపల బిక్షపతి, కుమ్మరి నర్సింలు, పత్రాల స్వామి గౌడ్, గద్దె గణేష్, కొలిచెల్మే వెంకటేష్, గ్రామ ప్రజలు గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.